TIMES OF VARTHA (29-07-2025)123_times of varha main (13-2).qxd 7/29/2025 6:44 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 29 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 01 పేజీలు 08 వెల : 6/-


# హస్తినలోనే తేల్చుకుందాం

- బీసీ రిజర్వేషన్లపై హస్తినలోనే తేల్చుకుందాం
- 200 మంది ప్రజాప్రతినిధులతో రాష్ట్రపతి వద్దకు
- ఆగస్టు 5న పార్లమెంటులో వాయిదా తీర్మానం
- 6న జంతర్‌మంతర్ వద్ద ధర్నా : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం
- అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల ఎత్తివేత
- మున్సిపల్ కార్పొరేషన్లలో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటు
- జీవో 33పై ఏజీతో చర్చలు
- నాలుగున్నర గంటల పాటు భేటీకేబినెట్‌లో కీలక
- నిర్ణయాలు వివరాలు వెల్లడించిన మంత్రులు పొన్నం, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలోనే అమీతుమీ తేల్చుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనికోసం 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీలోనే మకాం వేసి, 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించుకురావాలని నిర్ణయించారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు నాలుగున్నర గంటలపాటు పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లపైనే చర్చ జరిగింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంలో కేంద్ర ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ ఆగస్టు 5వ తేదీ పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంటులో వాయిదా తీర్మానం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్టు 6వ తేదీ రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులందరితో కలిసి జంతర్‌మంతర్ వద్ద 'చలో ఢిల్లీ' ధర్నాను నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 7వ తేదీ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దాదాపు 200 మంది ప్రజాప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి, పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లుల్ని ఆమోదించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు. పంచాయతీ రాజ్‌చట్టం-2018లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు పంపిన ముసాయిదా ఆర్డినెన్స్‌ను న్యాయ పరిశీలన కోసం ఆయన రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమలు కావాలంటే కీలకమైన ఈ బిల్లు ఆమోదం తప్పనిసరి. అందువల్ల దీనిపై నేరుగా రాష్ట్రపతినే కలిసి, విన్నవించాలని నిర్ణయించారు.

## చెక్‌పోస్టులు ఎత్తివేత

రాష్ట్రంలో రవాణాశాఖకు చెందిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల్ని ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర సరిహద్దుల్లోని మొత్తం 15 చెక్ పోస్టులు ఎత్తివేస్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వీటిని తొలగించాలని రాష్ట్రాలకు సూచించింది. అయితే ఈ చెక్ పోస్టుల్ని రవాణాశాఖ సిబ్బందితో కాకుండా వాహన్, అడ్వాన్స్‌డ్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాల్లో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



# చెస్ క్వీన్ దివ్య

ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన యువ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ విజేతగా నిలిచింది. భారత్‌కే చెందిన తెలుగుతేజం కోనేరు హంపితో జరిగిన ఫైనల్లో దివ్య 1.5, 0.5 పాయింట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. సోమవారం టైబ్రేకర్‌లో దివ్య జయభేరి మోగించింది. ఇద్దరి మధ్య జరిగిన తొలి రెండు రౌండ్‌లు డ్రాగా ముగిసాయి. దీంతో ఫలితం కోసం టైబ్రేకర్ అనివార్యమైంది. ఇందులో అసాధారణ ఆటను కనబరిచిన మహారాష్ట్ర సంచలనం దివ్య చారిత్రక విజయాన్ని అందుకుంది. తొలి ర్యాపిడ్ టై బ్రేకర్ డ్రాగా ముగియగా, రెండో టైబ్రేకర్‌లో దివ్య 75 ఎత్తుల్లో సీనియర్ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించింది.

భారత్ మహిళల ఫిడె ప్రపంచ చెస్ టైటిల్‌ను గెలువడం ఇదే తొలిసారి కావడం విశేషం. కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్‌లు ఫైనల్‌కు చేరడంతో భారత్‌కు ప్రపంచ చెస్ కిరీటం ముందే ఖాయమైంది. అయితే ఫైనల్లో చిరస్మరణీయ ప్రతిభను కనబరిచిన మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగరానికి చెందిన 19 ఏళ్ల దివ్య జార్జియా వేదికగా జరిగిన ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అసాధారణ ఆటతో విశ్వవిజేతగా నిలిచింది. మరోవైపు ఫైనల్లో గెలిచి టైటిల్ సాధించాలని భావించిన భారత చెస్ స్టార్ హంపికి నిరాశే మిగిలింది. తుది పోరులో హంపి అసాధారణ ఆటను కనబరిచినా ఫలితం లేకుండా పోయింది. చివరి వరకు నిలకడైన ఆటతో అలరించిన దివ్య ప్రపంచ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

అంచనాలు లేకుండానే.. : బాటుమిలో జరిగిన మహిళల చెస్ ప్రపంచ కప్‌లో దివ్య ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగింది. ఈ టోర్నమెంట్‌కు ముందు దివ్య సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువే. అంతేగాక టోర్నీ ఫైనల్స్‌కు ముందు దివ్యకు గ్రాండ్ మాస్టర్ హోదా కూడా లేదు. మాస్టర్ హోదాతోనే దివ్యవిశ్వకప్ బరిలోకి దిగింది. ఈ పరిస్థితుల్లో దివ్య విశ్వవిజేతగా నిలుస్తుందని ఎవరూ ఊహించలేదు. హంపితో సహా ప్రపంచంలోని దిగ్గజ గ్రాండ్ మాస్టర్లు బరిలో ఉండడంతో వీరిలో ఎవరో ఒకరు టైటిల్ సాధిస్తారని అందరూ ఊహించారు.



# పహల్గాం సూత్రధారి హతం

శ్రీనగర్: భద్రతా బలగాల తీవ్రస్థాయి ఎన్‌కౌంటర్ లో సోమవారం ఉదయం ముగ్గురు పాకిస్థానీ ఉ గ్రవాదులు హతులయ్యారు. శ్రీనగర్ శివార్లలోని లిద్వాస్‌లో ఆపరేషన్ మహాదేవ్ పేరిట సాగిన చర్యలో మృతి చెందిన ఒక ఉగ్రవాదిని పహల్గాం ఉగ్రదాడిలో ప్రధాన సూత్రధారి సులేమాన్ షా అలియాస్ మూసాగా గుర్తించారు. లోకసభలో ఓ వైపు పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై సుదీర్ఘ చర్చను రక్షణ మంత్రి ఆరంభించిన దశలోనే ఈ ఎన్‌కౌంటర్ జరిగింది, ఉగ్రవాద చర్యలో ప్రధాన వ్యక్తి హతుడయ్యాడు. సైన్యం, సిఆర్‌పిఎఫ్, స్థాని క పోలీసు బలగాల సమన్వయంతో ఆపరేషన్ జరిగింది. మృతులలో మరో వ్యక్తి యాసిర్‌కు కూడా పహల్గాం దాడితో సంబంధం ఉన్నట్లు గుర్తించా రు. ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి సులేమాన్ లష్క రే తోయిబాలో కీలక వ్యక్తిగా ఉన్నాడు. మృతుల ఫోటోలు వారి పేర్లను వివరాలతో పత్రికలకు వెలువరించారు. సులేమాన్‌తో పాటు అబూ హంజా, యాసీర్ హతులు అయ్యారు. సులేమాన్ గతంలో పాకిస్థాన్ సైన్యంలో పనిచేశాడు. అక్కడ హాషీం మూసాగా చలామణి అయ్యారని వెల్లడైంది. సై న్యం వీడిన తరువాత ఉగ్రవాద దళంలో చేరాడు. ఎప్రిల్‌లో పహల్గాం పర్యటనకు వచ్చిన కుటుంబాలలో కొందరిని ఎంచుకుని ఉ గ్రవాదులు జరిపిన భయానక కాల్పుల్లో 26 మంది చనిపోయారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలవరం, నిరసనలకు దారితీసింది. అప్పటి ఘాతుకంలో పాల్గొన్న ఉగ్రవాదులను ఇప్పటి వరకూ ఏరివేయలేదు. ఈ క్రమంలో సంబంధిత ఘటనలో పాల్గొన్న ఇద్దరు హతులు కావడం ఇప్పుడు ఆపరేషన్ మహాదేవ్‌లో విజయఘట్టంగా మారింది. కొనసాగే ఆపరేషన్ సిందూర్ అంతర్భాగంగానే ఇప్పుడు ఈ మహాదేవ్ చర్యకు దిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రాం తంలో ఉగ్రవాదుల సంచారం ఉందని , కీలక ఉగ్రవాదులు తలదాచుకుని ఉన్నారనే సమాచారం ఆధారంగా భద్రతా బలగాలు అత్యంత చాకచక్యంగా ఈ దాడికి దిగాయి. ఈ ప్రాంతంలోని దట్టమైన అడవులలో ఉగ్రవాదులు మకాం వేసుకుని ఉన్న స్థావరం నుంచి భారీ స్థాయిలో మారణాయుధాలను స్వాధీనపర్చుకున్నారు. ఎకె 47 రైఫిల్స్, 17 రైఫిల్ గ్రనైడ్స్, ఇతర నాటు ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ఇక్కడ దొరికింది. ఇక్కడ నక్కి ఉండి వీరు ఇతరులతో కలిసి జమ్మూ కశ్మీర్‌లో మరో భారీ స్థాయి దాడికి వ్యూహరచన సాగించారని భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ ప్రాంతంలోని ఎత్తైన

# ప్రజాస్వామ్యంపై ఎస్ఐఆర్ దాడి

- పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన
- వాయిదాల పర్వంలో ఉభయ సభలు




న్యూఢిల్లీ : బీహార్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఐదో రోజూ ప్రతిపక్షాలు గళమెత్తాయి. ఇందులో భాగంగా సోమవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం, వాయిదా తరువాత పెద్దఎత్తున ఇండియా బ్లాక్ ఎంపీలు నిరసనకు దిగారు. మకరద్వారానికి ఎదురుగా చేపట్టిన ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు అమ్రారామ్, శివదాసన్, జాన్ బ్రిట్టాస్, టీఎంసీ ఎంపీలు డెరిక్ ఓ బ్రెయిన్, సాగరికా ఘోష్, డీఎంకే ఎంపీలు కనిమొళి, ఎ రాజాతో పాటు ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. బీహార్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'సర్-ప్రజాస్వామ్యంపై దాడి' అనే భారీ బ్యానర్, ఎస్ఐఆర్‌ను ఆపాలి అనే ప్లకార్డులను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష ఎంపీలు నిరసించారు. ప్రజల అభిప్రాయం లేకుండా, ఎన్నికల తరువాత ఓటర్లను మత, కుల ప్రాతిపదికన వడపోసే ఈ ప్రయత్నాన్ని ప్రజా స్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా ప్రియాంక గాంధీ పేర్కొ న్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఓటర్లను తొలగించడం కాదు వారి గొంతుకను వినడమే ప్రభుత్వాల బాధ్యత అని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. బీహార్ ఎన్నికలకు ముందు కుట్ర పూరితంగా ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చారని విమర్శించారు. వారం రోజుల అవాంతరాలు, ప్రతిష్టంభన అనంతరం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులవుతున్నా ఎలాంటి చర్చ లేకుండానే లోక్‌సభ, రాజ్యసభ వాయిదాలు పడుతూ వస్తున్నాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశ మయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళనకు దిగారు. బీహార్‌లో 'సర్' పేరుతో ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో లోక్‌సభను మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. మరోవైపు రాజ్యసభలోనూ అదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభంకాగానే బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్ష కూటమి ఎంపీలు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. సభలు తిరిగి ప్రారంభమైన తరువాత కూడా అదే సీన్ రిపీట్ కావడంతో లోక్‌సభను మధ్యాహ్నం 1 గంట వరకు, రాజ్యసభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. వాయిదాకు ముందు ప్రతిపక్ష సభ్యుల తీరుపై స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని మండిపడ్డారు. 'సభలో పోస్టర్లు ప్రదర్శించొద్దని, నినాదాలు చేయవద్దని మీ సభ్యులకు చెప్పండి' అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారుసభ్యులు ఈ రీతిన పదేపదే ఆందోళనకు దిగడం సభా గౌరవమర్యాదలను తగ్గిస్తుందని స్పీకర్ అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు మాట్లాడే అనుమతి ఉండదని, అయినా ప్రతిపక్ష సభ్యులు నినాదా లతో సభా కార్యకలాపాలకు విఘాతం కలిగిస్తు న్నారని విమర్శించారు. దేశ ప్రజలు ప్రతిపక్షాల తీరును గమనిస్తున్నారని హెచ్చరించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు అంగీకారం తెలిపి, ఇప్పుడు ఎందుకు ఆందోళన చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గంట విరామం తరువాత ప్రారంభమైన సభ.. వెంటనే వాయిదా పడింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలతో సభను 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. మధ్యాహ్నం 2 గంటలకు సభలో సిందూర్‌పై చర్చ చేపట్టారు. తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన రాజ్యసభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసా గింది. దీంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 29-07-2025


## గాంధారి బస్టాండ్ ఆవరణలో కలుపు మందు పిచికారి



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పెరిగిపోయిన కలుపు మొక్కలు, పిచ్చిగడ్డి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. బస్టాండ్ ఆవరణ అంతా పచ్చిక బయళ్ళను తలపించడంతో పాటు, విష కీటకాలకు ఆవాసంగా మారే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించిన ఆర్టీసీ కంట్రోలర్ ఉమాపతి, తక్షణమే చర్యలు చేపట్టారు. సోమవారం ఆయన పర్యవేక్షణలో కూలీలు బస్టాండ్ ఆవరణ అంతటా కలుపు సంహారక మందు (గడ్డి మందు) పిచికారి చేశారు. దీంతో బస్టాండ్ ఆవరణ శుభ్రంగా, పరిశుభ్రంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కలుపు మొక్కల వల్ల పాములు, ఇతర విష కీటకాలు బస్టాండ్‌లోకి ప్రవేశించే అవకాశం ఉంటుందని, వాటిని నివారించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కలుపు మందు పిచికారి చేయడంతో బస్టాండ్ ఆవరణ మరింత ఆహ్లాదకరంగా మారిందని, తమ ప్రయాణం సుఖంగా సాగుతుందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారుల చొరవను పలువురు అభినందించారు.

## గాంధారిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సిహెచ్‌సీ లో సోమవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ డాక్టర్ హరికిషన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఉచిత శిబిరంలో ఆయన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కంటి వ్యాధులపై ఎవరు నిర్లక్ష్యం చేయొద్దని, దృష్టి సమస్యలుంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కంటి ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమి ఏఎన్ఎం జయసుధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జువ్వడి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని జువాడి గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మో హన్రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భూమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఇందిరమ్మ మెంబెర్ వెంకట్ రెడ్డి,మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్,చాకలి సాయిలు,సాగర్,చిన్నోళ్ల రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గుర్జల్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని గుర్జల్ గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ భాస్కర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ ములుగు రాములు,యూత్ కాంగ్రెస్ మారుతి,సంతు, బాల సాయిలు తదితరులు పాల్గొన్నారు

## గాంధారి భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ క్యాంపు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి




గాంధారి మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో సోమవారం ఫిజియో థెరపీ క్యాంపు నిర్వహించి నట్లు డాక్టర్ సారిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, మొత్తం 8 మంది దివ్యాంగులకు ఫిజియో థెరపీ చేశామని చెప్పారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఫిజియోథెరపీ చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, పెంటయ్య, రిసోర్స్ టీచర్ సాయన్న, మాజీ వార్డు మెంబర్ సిందే నితిన్ పాటిల్, జాదవ్ సురేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# “ఇందూరు పంతం - ఇందిరమ్మ రాజ్యం అంతం”

- లోకల్ వార్ వన్ సైడ్ - కాంగ్రెస్, బీజేపీ పతనం డిసైడ్
- పల్లెల్లో పడకేసిన పాలన, పారిశుధ్యం లోపించి రోగాల వ్యాప్తి
- నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం
- నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కు కంచుకోట
- కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకూ నిద్రపోం
- విలీనం కాదు కదా ఏ పార్టీతో పొత్తు కూడా పెట్టుకోం
- కేసీఆర్ కోసం నా ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధం
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందూరు పంతం హింసాత్మక ఇందిరమ్మ రాజ్యం అంతం నినాదంతో పోరాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయాన్ని నమోదు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకల్ వార్ వన్ సైడ్, కాంగ్రెస్, బీజేపీల పతనం డిసైడ్ అని వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ హీరో, కాంగ్రెస్ జీరో అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్, బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ అవుతుందన్నారు.రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు పెల్లుబికుతున్నాయన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతలు పెట్టేందుకు ప్రజలు రెడీగా ఉన్నారని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు భరించలేక రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ అని అన్ని గ్రామాలు నినదిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు గాల్లో కలిసి పోయాయని, 420 హామీల అమలు ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు ద్రోహం చేశారని, రేవంత్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి గ్రామాల్లో చెత్తా చెదారం, పందులు, దోమలు విహారం చేస్తూ వ్యాధులు ప్రబలుతున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త తరలించే ట్రాక్టర్లు డీజిల్ లేక తుప్పు పడుతున్నాయని,ప్రకృతి వనాలు పచ్చదనం పోయి ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ కేసీఆర్ హయాంలో ఎట్లుండే, ఇప్పుడెట్లుందని ప్రశ్నించారు. ఈనగాచి నక్కలపాలు చేసినట్లయిందని, పాలిచ్చే బర్రెనమ్మి తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లయిందని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ ది దిక్కూచి లేని దిక్కుమాలిన పాలన అని మండిపడ్డారు. అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప అణా పైసంత అభివృద్ధి ఉందా అని ఆయన నిలదీశారు. కేసీఆర్ హయాంలో ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం వెల్లివిరియగా రేవంత్ హయాంలో ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం ఆవరించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారిందన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ పాతరేసిందని,కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు రూ.4వేల పెన్షన్ రావడంలేదని, ఆడబిడ్డలకు రూ.2500లు ఇచ్చే మహాలక్ష్మి పథకం అమలు కావడం లేదని, అన్నదాతలకు రుణమాఫీ కాలేదని, రైతన్నలకు రూ.15వేలు రైతుభరోసా ఎగ్గొట్టారని, మరణించిన రైతు కుటుంబాలకు రైతుబీమా రావడం లేదని, పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదని, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వలేదని,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కారని,జాబ్ క్యాలెండర్ గోడలకు వేలాడుతున్నదని, రూ.4వేల నిరుద్యోగ భృతి గంగలో కలిసిందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఇందిరమ్మ రాజ్యంలో బుల్డోజర్ మాత్రం ఇంటింటికి వచ్చి ప్రజల బతుకులను కూల్చివేస్తోందని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు విడమర్చి వివరిస్తామని ఆయన వెల్లడించారు. కాగా నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల ఆగడాలే కనిపిస్తున్నాయన్నారు.జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం కొనసాగు తోందన్నారు. నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధమని జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదేనని గుర్తు చేశారు. సంతోష్ రెడ్డిని జిల్లా పరిషత్ ఛైర్మన్ ను చేసుకొని బీ ఆర్ఎస్ విజయానికి శ్రీకారం చుట్టిన చరిత్ర నిజామాబాద్ జిల్లాకు దక్కిందన్నారు. కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయడంలోనూ నిజామాబాద్ జిల్లాదే ప్రధాన పాత్ర అని జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, మాస్త ప్రభాకర్, నక్కల భూమేష్, పూజ నరేంధర్, మెట్టు సంతోష్, రజనీష్, వెల్మల్ సురేష్, సుంకరి రవి, రంజిత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏళ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని సుందరయ్య కాలనీ

- సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ శూన్యం కరెంటు లేక ప్రజల అష్ట కష్టాలు
- డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరు నిలిచి ప్రజలకు విష జ్వరాలు
- బురద మాయంతో ఉన్న బజారులలో వరి నాటు వేసి నిరసన...
- చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ అధికారులు పాలకులు
- డా.కందుకూరి ప్రవీణ్ బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు


టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కస్తూర్బా పాఠశాలకు పని చేసే టీచర్లు సిబ్బంది తిరుమలగిరి లోని సుందరయ్య కాలనీలో నివసిస్తున్న ప్రజలకు అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నారు , అక్కడ ముఖ్యంగా అక్కడ ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరియు సిబ్బంది వెళ్లేందుకు దారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అనేకమంది ప్రజలు ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజలు ఈ సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు, సీసీ రోడ్లు లేవు, పోయిన గవర్నమెంట్ మున్సిపాలిటీ కేంద్రం అయినాక వీటన్నింటి కోసం కొంత అమౌంటును ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత ఎలక్షన్లు రావడం ఈ ప్రకటించిన బిల్లులు ఆగిపోవడం జరిగిందన్నారు. ఈ గవర్నమెంట్ వచ్చిన తర్వాత సిసి రోడ్లు డ్రైనేజీలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పుడైనా మా కాలనీ అభివృద్ధి చెందుతుందని ఆశపడ్డాం అని తెలియజేశారు. ఈ పూటకు అధికారులు గాని వచ్చిన గవర్నమెంట్ గాని పట్టించుకున్న నాధుడే కరువాయే అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ప్రజలకు విష జ్వరాలు వస్తే ఆటోల కొరకు కిరాయికి వస్తారా అని అడిగితే చాలు సుందరయ్య కాలనీ అని చెప్పగానే ఏదో ఒకటి చెప్పి ఆటో డ్రైవర్లు రాను అని తప్పించుకుంటున్నారు. కారణం ఏమిటి అంటే అక్కడికి వెళ్లాలంటే భయంకరమైన బాటలు దర్శనమిస్తాయి కాబట్టి ఈ యొక్క కాలనీ అభివృద్ధికి దూరమై కొట్టుమిట్టాడుతున్నమని ఇక్కడ ప్రజలు ప్రజలు గగ్గోలు పెడుతున్నారు . కావున వెంటనే ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు స్పందించి సిసి రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని లేనియెడల సుందరయ్య కాలనీ ప్రజల ఒక్కటై కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. లేనియెడల మీ డా. ప్రవీణ్ కందుకూరి బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్త్రాలోకాలు చేస్తామని హెచ్చరించారు.

## ‘ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి’





- అధ్యాపకులు, పీడీలు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి
- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి

ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. డిచ్పల్లి మండలం లోని ధర్మారం (బీ) గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మెనూ బోర్డును పరిశీలించి, మెనూకు అనుగుణంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. టాయిలెట్ లను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. కాగా, గురుకులంలో ఇంకనూ ఏమైనా సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూరు మండలం లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమలరెడ్డి ,మాతృమూర్తి లింగవ్వ శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం లక్ష్మీ దేవిని పల్లెలోని తిరుమల్ రెడ్డి నివాసంలో వ రా మ ర్శిం చా రు. ఆయనతోపాటు అందే మహేందర్, బోన్ల రామచంద్రం,ఇంద్రకరణ్ రెడ్డి,అంతంపల్లి సొసైటీ చైర్మన్ మరియు కార్య కర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
29-07-2025



# నిజామాబాద్‌ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుద్దాం..

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**


నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుద్దామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం నగరంలోని మారుతీనగర్ లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ., పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం వన మహోత్సవం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఈ బృహత్తర కార్యంలో భాగస్వాములై వన మహోత్సవంను విజయవంతం చేయాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణికోటికి స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యకరమైన జీవనాలు వెళ్ళదీసేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈ



ఏడాది 51లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, పూర్తి స్థాయి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటే వారికి కూడా ప్రభుత్వం తరపున ఉచితంగా మొక్కలు అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, ఇంచార్జి డీఎఫ్ఓ నిఖిత, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీకార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం..



**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**

భిక్కనూరు మండలం జంగంపల్లి కి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీకార్యకర్త, సర్గు లింగం ,అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధ్యత కుటుంబానికి ఆర్థికసాయంగా 5000/- రూపాయలుసహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు.ఆపదలో ఉన్న కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్చార్జ్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు వాగు ఉధృతి రాకపోకలకు తీవ్ర అంతరాయం..

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**



గాంధారి మండలంలోని, పోతంగల్ కుర్దు గ్రామపంచాయతీ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులో వరద ఉధృతి పెరిగి వాగుపై ఉన్న బ్రిడ్జిపై భారీ వృక్షాలు కూలడంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గాంధారి మండల కేంద్రం నుండి కెనరా బ్యాంక్ పనుల నిమిత్తం వెళ్లేవారు కూడా ఈ అంతరాయం వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, బ్రిడ్జిపై పడిన చెట్లను తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజావాణికి 112 దరఖాస్తులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టిఎన్జీవో ఆధ్వర్యంలో షబ్బీర్ అలీకి వినతి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కు వినతి పత్రం అందజేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రానికి విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టీఎన్జీవోస్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన మహమ్మద్ అలీ షబ్బీర్ తక్షణమే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించిన షబ్బీర్ అలీకి టీఎన్జీవోస్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి టి. దినేష్ బాబు, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# "ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం"





## రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ అంకిత్ లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని ఆక్షేపించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్డులు అందిస్తోందని గుర్తు చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, దరఖాస్తులు చేసుకోవాలని, కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరో 84,232 మంది సభ్యుల పేర్లను కొత్తగా రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని నార్త్, సౌత్ మండలాల పరిధిలోని 3174 కుటుంబాలకు కొత్త కార్డులు, 16,687 మంది సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ.7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ బీజేపీ పాలిత రాష్ట్రాలు సహా దేశంలోనే మరెక్కడా లేదని, కేవలం తెలంగాణలో అమలవుతోందని అన్నారు.

### ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ.5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు.ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు.ఎవరైనా లబ్దిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోంది.అదనపు కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఇంకనూ దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని,అర్హత కలిగిన కుటుంబాలకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.ఈ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు,బీ.విజయ్ కాంత్ రావు,వివిధ శాఖల అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

## రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షుడు మాస్టర్ శ్రీనివాసరావు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పైబడిన కోర్సులలో వంజరి కులానికి చెందిన విద్యార్థినిలకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షుడు మాస్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం ఈ ప్రతిభ పురస్కారాలు అందజేసేందుకు నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 80 శాతానికి పైగా మెరిట్ మార్కులు పొందిన వారికి తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాలేరు నరేష్ , కొండల్ (వెంకటేశం) ఆదేశాలనుసారం రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిభా పురస్కారాలు ఎవరైతే అర్హులు ఉంటారో వారు సుభాష్ నగర్ కార్యాలయంలో ఆగస్టు 5వ తేదీ లోపు తమ మార్కుల మెమో, బయోడేటాను అందజేసినట్లయితే వాటిలో మెరిట్ ను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర వంజరీ సంఘం ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. తదితర వివరాల కోసం 9848490055, 98493 91493 లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం నిజామాబాద్ ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు కాలేరు గడ్డం శ్రీనివాస్, గోపాల్ శ్రీనివాస్ (అయ్యప్ప), మాయవార్ సాయిరాం, పెట్టేరు రాజు, రాష్ట్ర ట్రస్ట్ సభ్యుడు మాస్టర్ శంకర్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండలంలోని మల్లు పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ షాంద్ పాషా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టివిషయం తెలుసుకున్న మల్లుపల్లి మాజీ గ్రామ సర్పంచ్ పల్లపు లలిత, శంకర్, మృత్తిని కుటుంబ సభ్యులకు5000 , వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

# మానసిక వేధింపులతో ఇరిగేషన్ ఇంజనీర్‌ను ప్రాణాలను బలిగొన్న డిప్యూటీ ఈఈ

## ఏఈఈ ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ వారు సిఈకి ఫిర్యాదు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కమ్మర్పల్లి**

డిప్యూటీ ఈ ఈ నగేష్ వేధింపులతో ఇరిగేషన్ ఇంజనీర్ ను ప్రాణాలను బలయ్యాయని ఏఈఈ ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ ఆధ్వర్యంలో సిఈకి ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా తన క్రింద పనిచేసే ఇంజనీర్లను మానసికంగా వేధిస్తూ చివరకు ఇంజనీర్ ప్రాణాలను బలిగొన్న డిప్యూటీ ఈ ఈ నగేష్ అని సంఘం నాయకులు ఆరోపించారు. వివరాలలోకి వెళ్తే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో కొత్తగా 2025 సంవత్సరములో తన క్రింద అపాయింట్మెంట్ అయినా ఇంజనీర్లకు పని విషయంలో సహకరించకపోగా సదరు డిప్యూటీ ఈ ఈ నిజామాబాదులో ఉంటూ ప్రతి విషయంలో మహిళ ఇంజనీర్ కాని పురుష ఇంజనీర్ కానీ వారినే నిజామాబాద్ కు రప్పిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అంతేకాకుండా వారికి నిద్రలేకుండా చేస్తూ పనిమీద పనులు అప్పచెప్పుతూ పండగలకి కూడా వదలకుండా శాలరీ ఆపేస్తా అని వారి మనోధైర్యాన్ని కృంగదీస్తున్నారన్నారు. ఇందులో భాగంగా నితిన్ దాల్వే అనే ఇంజనీర్ ను తన పరిధిలోగల కమ్మరపల్లి ఇరిగేషన్ పనిలో భాగంగా వర్షంలో సర్వే చేస్తూ తాజాగా ఈనెల 25న సాయంత్రం అడవిలో అక్కడికక్కడే ప్రాణాలను వదిలివేయడం జరిగిందన్నారు. దీంతో మిగతా ఇంజనీర్లు అతని వద్ద పనిచేసేందుకు జంకుతున్నారన్నారు. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఆ కొత్తగా వచ్చిన ఇంజనీర్లకు మనోధైర్యాన్ని ఇస్తూ సదరు డిప్యూటీ ఈ ఈ నుంచి వారిని కాపాడవలసిందిగా ఏఈఈ ఇంజనీర్ల సంఘం నిజామాబాద్ వారు సిఈకి వినతి పత్రం అందజేశారు. కావున సదరు సీఈ ఈ విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

# శ్రీశైలం నాలుగు గేట్లు ఎత్తివేత

శ్రీశైల జలాశయానికి సోమవారం భారీ వరద నమోదైంది. ఎగువ జూరాల సుంకేసుల బ్యారేజీల నుంచి 2 లక్షల 42 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు నాలుగు గేట్లను పది అడుగుల మేర ఎత్తి లక్షా ఎనిమిది వేల క్యూసెక్కులు దిగువ నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ ద్వారా మరో 67వేల క్యూసెక్కులు కలుపుకుని మొత్తం లక్షా 74 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం జలాశయంలో 883 అడుగుల మేర నీరు నిల్వ ఉంది. టిఎంసీలలో 215 టిఎంసీలకు గాను 204 టిఎంసీలు నిల్వ ఉంది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 29-07-2025


# స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయి

- ఆలయ కమిటీలు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని జెండా బాలాజీ ఆలయ కమిటీ, శంభుని గుడి ఆలయ కమిటీ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిజామాబాద్ పట్టణ కేంద్రంలోనీ పలు దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా లవంగ ప్రమోద్ కుమార్, డైరెక్టర్లుగా పాలకొండ నర్సింగరావు, సిరిపురం కిరణ్ కుమార్, వేముల దేవిదాస్, మంత లక్ష్మణ్, పవర్ విజయ, కోరవ రాజ్ కుమార్, శంభుని గుడి ఆలయ కమిటీ చైర్మన్ గా, బింగి మధు, డైరెక్టర్లుగా గాజుల కిషోర్, గాండ్ల సంతోష్ కుమార్, కమల్ కిషోర్ దయమా, మామిడి శేఖర్, ఉప్పల రమేష్, గోపు రేఖ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గా బొత్కం గంగా కిషన్, డైరెక్టర్లుగా శ్రీ రాం రమేష్, గాదె ప్రవీణ్ కుమార్, బాణాల శివ లింగం, కోర్తే శాంతా బాయ్ ఉన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ జెండా బాలాజీ, శంభుని గుడి, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయాలు చాలా పురాతన మైనవని, మహిమలు గలవని అన్నారు. నాకు ఆలయల అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన అమ్మవారూ స్వామివార్లు, ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని, స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని, దానిని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనల మోహన్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ రాజి రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశీ జగద్గురుచే శ్రావణ మాస అనుష్టాన కార్యక్రమం.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో శ్రావణమాస సంచార అనుష్టాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షులు వి.ఆర్ దేశాయి తెలిపారు. గురువారం పట్టణంలోని ఏకచేక్ర నగర్ బసవేశ్వర కమ్యూనిటీ హాల్ లో ఈ కార్యక్రమాన్ని కాశీ జగద్గురు చంద్ర శేఖర శివచార్య ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఎంపీ ధర్మపురి అరవింద్, మాజీ ఎమ్మెల్యే షకీల్,మాజీ ఎంపీ బీబీ పాటిల్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. వీర శైవ లింగాయత్ లింగబలిజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## 6వ టౌన్ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో పెట్రోలింగ్ నిర్వహించాలి

యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలోని 6వ టౌన్ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో పెట్రోలింగ్ నిర్వహించాలి యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి ముఖ్య కారణము మద్యం, మత్తు పదార్థాలు అని అన్నారు. వీటిని కట్టడి చేయడానికి ప్రభుత్వం, పోలీసులు సామాజిక సేవా చేసేవారు కృషి చేస్తున్నారు. అయితే దేశ స్థితిగతులను, సమాజాన్ని మార్చే విద్యా కేంద్రాలైనటువంటి విద్యాలయాలలో రాత్రిపూట కొంతమంది ఆకతాయిలు ప్రవేశించి మద్యం సేవిస్తూ అసంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాగే ముఖ్యంగా అర్సపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో పాఠశాల పనిగంటలు ముగిసిన తర్వాత కొంతమంది ఆకతాయిలు రాత్రి వేళలలో మద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్నారన్నారు. అలాగే స్కూల్ ఆవరణలోనే ఉన్న పబ్లిక్ జిమ్ వలన కూడా బయట వ్యక్తులు స్కూల్ పని గంటలు ప్రారంభానికి ముందు స్కూల్ ముగిసిన తర్వాత అక్కడికి రావడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడున్న సిబ్బంది ప్రయత్నం చేసినా ఫలితం మాత్రం మారడం లేదని అన్నారు. కాబట్టి పోలీస్ శాఖ వారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాలలో రాత్రివేళలో ఎక్కువగా పెట్రోలింగ్, ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేస్తూ ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని ఈ సందర్భంగా కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ హెచ్ ఓ వెంకట్రావు ఈ సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర్ ఉపాధ్యక్షులు మహేష్, వేణు, నగర నాయకులు మారుతి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లులు చెల్లించండి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



గత ప్రభుత్వంహయంలో బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలోని రెండు పడకల ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలోని 22మంది ఇండ్లు కట్టుకున్నారు. వీరికి రెండు లక్షల పదివేల రూపాయలు మాత్రమే మూడు విడతలుగా ఇవ్వడం జరిగిందన్నారు. రావాల్సిన మిగతా బిల్లులు ఇప్పటివరకు ఇవ్వలేదని వివరించారు. ఒక్కొక్క లబ్ది దారుడికి రెండు లక్షల ఇరవై వేల రూపాయలు రావాల్సి ఉందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ మాజీ వీడిసి చైర్మన్ మేడి రవి ఇండ్ల లబ్ధిదారులు టేకుల బీరయ్య ,కృష్ణ ,దేవ్రాజ్, సురేష్ ,రసూల్ ,పోశెట్టి ,గోపి ,అడెల్లి ,గోంటి ,రాజు ,అనంత్ ,సంజీవ్ ,సైదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జెండా బాలాజీ ఆలయ కమిటీని ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మహమ్మద్ అలీ షబ్బీర్

శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం చేయిస్తున్న మొహమ్మద్ అలీ షబ్బీర్

తొర్లికొండ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు టై, బెల్టుల వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / తొర్లికొండ




నిజామాబాద్ జిల్లాలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాంబార్ నిత్యశ్రీ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు సాంబార్ ఉమారాణి, నవీన్రూ.5వేల విలువగల టై, బెల్టులు 100 మంది విద్యార్థులకు అందజేసినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని సాంబార్ నిత్యశ్రీ జన్మదిన సందర్భంగా వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు అందించడం వల్ల విద్యార్థులకు విద్యా అవకాశాలు పెంచడంలో భాగమవుతుందన్నారు. ఈ సందర్భంగా నిత్యశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి రవిన్, పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, డాక్టర్ నరసింహారావు, సునీత, మాలతి, కృష్ణ, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్ లు పాల్గొన్నారు.

## నర్ర సాయిలు ఇంటి ముందు టెంటు వేస్తాం...

జ్యోతికి న్యాయం జరిగేవరకు పోరాడుతాం....

జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ హెచ్చరిక...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన నర్ర సాయిలు జ్యోతి అనే అమ్మాయిని మోసాగించడం జరిగిందని, ఆమెకి న్యాయం జరిగే వరకు ఎంతటి పోరాటాలకైనా వెనకాడబొమని నర్ర సాయిలు ను హెచ్చరిస్తున్నామని,ఈ సందర్భంగా జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ జ్యోతిని ఆమె కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలోహొనెల్లజేరు జ్యోతి అనే ఎస్సీ కులానికి చెందిన అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే బీసీ కులానికి చెందిన వ్యక్తి గత 16 సంవత్సరాల నుంచి ఆమెకు మాయమాటలు చెప్పి లోబర్చుకొని సంసారం చేసి రెండో పెళ్లి చేసుకొని 8 సంవత్సరాల బాలుడు ఉన్నాడు. గత 16 సంవత్సరాలుగా బాన్సువాడలో ఇద్దరు కలిసి నివాసం ఉంటూ ఇప్పుడుహచిన్న చిన్న గొడవలు పెట్టుకొని, అనుమనిస్తూ, నువ్వు తక్కువ కులం దానివి అని చెప్పి ఎలాగైనా వదిలేయలి అనిహప్లాన్ చేసి రోజు గొడవలు సృష్టించి కొట్టి తన పుట్టింటికి పంపించడం జరిగింది అని ఆయన వెల్లడించారు . ఆ అమ్మాయి 8 ఏళ్ళ బాబుతో ఎం పని చేసి పోషించాలి. ఉండడానికి ఇల్లు లేదు. వ్యవసాయ చేసుకోవడానికి గుంట భూమి ఇవ్వలేదు అని,హొతనకు తగిన న్యాయం చేయాలని రోడ్డుమీద వచ్చి ధర్నా చేస్తున్నారు. అందుకని ఈ కుటుంబానికి మేము అండగా ఉంటామని, నర్ర సాయిలు ఈ కుటుంబానికి ఎంత మోసం చేసాడో పరిగణించమని, అదేవిధంగా జ్యోతి విషయాన్నీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ దృష్టికి ,అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి బాన్సువాడ డిఎస్పి దృష్టికి తీసుకువెళ్లి, ఆ అమ్మాయి జ్యోతికి తగిన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా దళితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం సోమవారం నాడు కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులురూసేగం భూమయ్య మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడంజరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలనువెంటనేఅమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపాన్ని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరడంజరిగింది. కబ్రిస్తాన్వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుండి లాక్కున్న అసైన్డ్ భూముల కు హక్కును కల్పించి పట్టాలను ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ చేయాలి. డప్పు చెప్పు మృత్తిదారులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 10 లక్షల రూపాయలు వరకు పెంచాలని, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఇండస్ట్రియల్లోన్లు తీసుకున్న లబ్ధిదారులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలోనిఅన్నిప్రభుత్వ విద్యా సంస్థలలో చదివి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ప్రభుత్వం చొరవ చూపాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఉపయోగించి ప్రతి దళిత వాడను అభివృద్ధి చేయాలని కోరనైనది. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లను విద్య హక్కు చట్టం ద్వారా అమలు చేయాలని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుశేగం భూమయ్య మాదిగ, సీనియర్ నాయకులు మారుతి సార్, నియోజకవర్గం ఇంచార్జ్ వెండి యాదవరావు, మండల అధ్యక్షులు సర్వగల రవీందర్ మాదిగ ,శంకర్ మాదిగ, కే. మై పాల్ మాదిగ,ఉపాధ్యక్షులు బాలాజీమాదిగ,మండలకార్యదర్శి సురేష్ మాదిగ,హన్మడ్లు మాదిగ, వీరేశం మాదిగ, సాయిలు మాదిగ, అంబయ్య మాదిగ, రాములు యాదవ్, సంజు, తోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ వేడుకల్లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బిల్లా రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిల్లా రామ్మోహన్ కేక్ కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలను జరుపు కున్నారు. కుర్నాపల్లి గ్రామంలో గాందరి హన్మంత్ రెడ్డి, సంజయ్ ఆధ్వర్యంలో రాంమోహన్ కు శాలువాతో సన్మానించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, మంగళ్ పహాడ్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సొసైటీ చైర్మన్ మల్కారెడ్డి ఆధ్వర్యంలో బిల్లా రామ్మోహన్ కు శాలువా సన్మానించి కేకు ను కట్ చేశారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మరోసారి రామ్మోహన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించడంతో పాటు, బిల్లారామ్మోహన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సరైన అవగాహనతో వ్యాధులు దూరం

**విష జ్వరాలపై భయాందోళనకు గురి కావద్దు**

**ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా పెంచాలి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ జే అజయ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:- ప్రజలలో సరైన అవగాహనతో వ్యాధులను దూరం చేయవచ్చునని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ జే అజయ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఆయన తనిఖీ కమిటీ సభ్యులు శ్రీనివాస్ జితేందర్ తో కలిసి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆరోగ్య సేవలు, ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రిలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ముందుగా జిల్లాలోని లక్షట్టిపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని,మంచిర్యాల పట్టణంలోని ఓం సాయి ప్రైవేట్ ఆసుపత్రిని,మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి,తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాల్లో సందర్శించడం జరుగుతుందని, ప్రజలకు వైద్య సేవలు ఏ విధంగా అందు తున్నాయి, వైద్య సదుపాయాలు, సంక్రమణ వ్యాధులు, కీటక జనిత వ్యాధులు,వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలు,వైద్యులు,వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం, అందుబాటులో ఉండడం, సరిపోయే విధంగా మందులు అందుబాటులో ఉన్నవి, లేనివి, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే నిధులు, వాటి వివరాలు, వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలో పొరపాట్లు, స్కానింగ్ కేంద్రాలు, 108, 102 అంబులెన్స్ సర్వీసుల వివరాలు సేకరించడం జరుగు తుందన్నారు. మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి పర్యటనలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగుల వివరాలను రోజువారిగా నమోదు చేయాలని, డెంగ్యూ చికెన్ గునియా లాంటి వాటి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తెలియజేయాలని సూచించారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల వివరాలు, వారి హాజరును, ప్రస్తుతం పనిచేయుచున్న వైద్యులు, వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందిస్తున్న సేవలు, వాటి ఉపయోగాలు, వాటి వివరాలను రోజువారీగా విశ్లేషణ చేయడం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేయడం చేయాలన్నారు. కీటక జనత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటివి ప్రబలినప్పుడు తీసు కోవాల్సిన ముందస్తు చర్యలు, పరీక్షలు, మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ లిస్టుల ద్వారా వివరాలను సేకరించి, రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియ జేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఓం సాయి ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో స్ట్రక్చర్లు, వీల్ చైర్ లు అందు బాటులో ఉండడం, రోగులకు సౌకర్యాలు ఉండటం, రోగుల నుండి తీసుకుంటున్న డబ్బుల వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి గోడలపై ధరలను ప్రదర్శించడం, ఎంతమంది డాక్టర్లు ఉన్నారో వివరాలు తెలియజేయడం పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ లాంటి కేసులు వచ్చినప్పుడు వారి వివరాలను, వాటి శాంపులను టీహబ్ కు కానీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి గోడలపైన ఐఈసీ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ వ్యవస్థ బాగుందని, దీంతో ప్రజలలో అవగాహన పెంచవచ్చునన్నారు. ఇటువంటి అవగాహన కార్య క్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ వివరాలు రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శికి తెలియ జేస్తామని తెలిపారు. మందుల అవసరాలు, ఉద్యోగుల వివరాలు, అందిస్తున్న వైద్య సేవలు తదితర వాటి గురించి తెలియజేస్తామన్నారు. అదేవిధంగా జిల్లాలోని అధికారు లందరూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కీటక జనత వ్యాధులైన డెంగ్యూ పైన ఎలాంటి భయాందోళనలు గురికాకుండా చూడాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలపై నిరంతరం నిఘా పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు హరిచంద్ర రెడ్డి, డాక్టర్ భీష్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కోటేశ్వరరావు, వైద్య విధాన పరిషత్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ కృపా బాయ్, డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ సీతారామరాజు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రశాంతి, డిపిహెచ్ఎల్ పద్మ,సుమన్,నాందేవ్,సంతోష్,వెంకట సాయి, జిల్లాలోని జిల్లా అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి 31న జరిగే ధర్నాను జయప్రదం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జూలై 31న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. చింతకాని మండల తాశీ ల్దార్ కరుణాకర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కే శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ ఐ పి ఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం జిల్లా గ్రామపంచాయతీ వర్కర్ల అధ్యక్షుడు అమర్లపూడి అప్పారావు, రాజేష్, నరసింహారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పరిస్థితులపై జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు

- శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి
- లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



రైతు వేదిక నుంచి వర్షపు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని, విధులలో ఉన్న ఎంపీఓ పై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డికి సోమవారం ప్రజావాణిలో గోవిందాపురం ఎల్ గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, గోవిందాపురం ఎల్ మాజీ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాల వలన గోవిందాపురం ఎల్ గ్రామంలో రైతు వేదిక పూర్తిగా వర్షపు నీటిలో మునిగిపోయిందన్నారు. ఈ విషయంపై తాము మండల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో మధిర సీఐ దొంగరి మధు, ఎస్ఐ పొదిలి వెంకన్న, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంపీ ఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఆ వర్షపు నీటిని తొలగించడానికి వచ్చారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి గోవిందాపురం ఎల్ గ్రామ పుట్టుక నుంచి రైతు వేదిక నిర్మించిన స్థలం పూర్తిగా లోతట్టు ప్రాంతంలో ఉంటుందని,ఆ లోతట్టు ప్రాంతం నుంచే వర్షపు నీరు,వరద నీరు ప్రస్తుతం ఉన్న రైతు వేదిక వెనుక నుంచి పల్లపు ప్రదేశానికి పోతుంటాయని గ్రామస్తులు అధికారులకు వివరించినట్లు తెలిపారు. దీంతో అధికారులు కూడా రైతు వేదిక వెనుక వైపు నుంచి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు తీసుకుంటుండగా కొంతమంది వ్యక్తులు అక్కడకు వచ్చి అధికారులపై వీరంగం సృష్టించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. వర్షపు నీరు పూర్వం నుంచి ఎలా వెళ్తున్నాయో అలాగే వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటుండగా కొంతమంది వ్యక్తులు ఎంపీఓ వ్యాకరణము వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి పై నీ సంగతి చూస్తా, నిన్ను ఇక్కడ నుంచి బదిలీ చేయిస్తా అంటూ దౌర్జన్యానికి దిగారని ఎంపీఓపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆర్అండ్బి ప్రధాన రహదారిని పగలగొట్టి ఆ వర్షపు నీటిని బయటకు పంపించాలని బెదిరించారని, ఆ విధంగా చేయటం వలన పంట పొలాలు, బీసీ కాలనీ మునిగిపోతుందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రధానంగా రైతు వేదిక ఉన్న స్థలం పక్కన అక్రమంగా కట్టడాలు కట్టడం, లోతట్టు ప్రాంతంలో రైతు వేదికను నిర్మించవద్దని ఆనాడు గ్రామస్తులందరూ పట్టుబట్టిన వినకొండ వారే ఈ రైతు వేదికను లోతట్టు ప్రాంతంలో నిర్మించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మరల వారే రైతు వేదిక వర్షపు నీటిలో మునిగిందని గగ్గోలు పెడుతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పూర్వం నుంచి వర్షపునీరు ఎలా పోతున్నాయో ఆ విధంగా పోయే విధంగా, అక్రమ కట్టడ నిర్మాణాలను తొలగించాలని, మండల అధికారిపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని,అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆ ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీఓ, తహసిల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్టు వారు తెలిపారు.

## బొగ్గవరపు పద్మావతి కి ఘన నివాళి

**నివాళులర్పించిన పార్లమెంటరీ అధ్యక్షులు డా వాసిరెడ్డి రామనాధం.**

**నేత్ర నిది కి నెత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులు.**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామీణ వైద్యులు బొగ్గవరపు రామచంద్రయ్య సతీమణి సీనియర్ మహిళా కార్యకర్త బొగ్గవరపు పద్మావతి (65) సోమవారం మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆమె పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీలోనే కొనసాగుతూ, అన్నగారి ఆశయాలకు అను గుణంగా పనిచేశారని కొనియాడారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఖమ్మం నేత్రనిది కి వారి నెత్రాలు దానం. చేశారు. నివాళులర్పించిన వారిలో తెదేపా నాయకులు, రావుట్ల సత్య నారాయణ, మైనేని రవి కుమార్,మండేపూడి. మోహనరావు, మండే పూడి గోర్కే, ఏసుపోగు నాగేశ్వరరావు, కరివేద పిచ్చయ్య, గ్రామంలో ని కాంగ్రెస్,సీపీఐం, టీఆరెస్ నాయకులు తమ సంతాప సానుభూతి తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికీ చెందిన చట్టు మాధవి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స తీసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన 60వేల రూపాయలు విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల నాగేశ్వరరావు,ఉసికల రమేష్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉసికల సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ పిట్టల దుర్గా రావు, డేగల వేలాద్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు జేవి రత్నం స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని,మేలు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజా ప్రభుత్వాన్ని మర్చిపోరాదని లబ్ధిదారులకు వారు సూచించారు.


## గాంధారి మండలంలో వ్యవసాయ క్షేత్రాలు, దుకాణాల తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని పొతంగల్ కలాన్, దుర్గం గ్రామాలలో సోమవారం రోజు వ్యవసాయ అధికారి రాజా లింగం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన మొక్కజొన్న, సోయాబీన్, వరి పొలాలను సందర్శించి, పంటల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు కీలక సూచనలు చేశారు. పంటలకు వచ్చే తెగుళ్లు, వ్యాధులను సకాలంలో గుర్తించి, వాటి నివారణకు అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో చేపట్టే నివారణ చర్యలు పంట నష్టాన్ని తగ్గిస్తాయని ఆయన ఆయన తెలిపారు.అనంతరం, గాంధారి మండల కేంద్రంతో పాటు పొతంగల్ కలాన్‌లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆయన దుకాణాల రిజిస్టర్‌లు మరియు స్టాక్ రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. విక్రయించే ఉత్పత్తుల నాణ్యత, సరైన ధరలు, లైసెన్సులు, మరియు నిల్వ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## హైదరాబాదులో అమ్మవారిని దర్శించుకున్న వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

హైద్రాబాద్ లోని అడ్డగుట్ట లో జరిగిన అమ్మవారి బోనాలకు హాజరై అమ్మవారి నిదర్శించుకున్న జాతీయ వడ్డెర సంఘంఅధ్యక్షులు పిట్ల శ్రీధర్, జాతీయ వడ్డెరసంఘం నాయకులు.అమ్మవారి దర్శనం అనంతరం అధ్యక్షులు పిట్ల శ్రీధర్ ని యువజన అధ్యక్షుడు వేముల భరత్ ని, వడ్డెర సంఘం సంఘం నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లేపుశివకుమార్ .ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం సీనియర్ నాయకులు రూపాని లోకనాదం, పిట్ల గోపాల్, వల్లేపు మొగలి, శివరాత్రి ఐలమల్లు, పిట్ల మల్లేష్, ఎత్తరీ మారయ్య, ఒళ్ళేపు చంద్రశేఖర్, పల్లపు రమేష్, ఒళ్ళేపు గణేష్, దండుగుల శేఖర్, ఒళ్ళేపు గిరీష్, శివరాత్రి ఎల్లయ్య, గండికోట యాదయ్య, కొమ్మరాజుల శేఖర్, రూప మహేశ్వరి, బీదర్ గణేష్, ధనలక్ష్మి, ఖమ్మం వీరన్న, ఓర్సు బాలకృష్ణ, దండుగుల స్వామి, సంపంగి శంకర్, గొళ్ళెం యాదగిరి, మాజీ కార్పొరేటర్ నరసింహా, ఒంటిపులి బాబు, చేవెళ్ల రామచంద్రయ్య, జెరీపటి రాజు, గండయ్య, మక్కల శంకర్, తార్నాక శ్రీనివాస్, తోపాటు వడ్డెర సంగం బంధువులు, సోదర, సోదరీమణులు, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
29-07-2025
6

# ఏరియా లక్ష్యసాధనకు సహకరించండి

## ఏరియా జిఎం జి దేవేందర్

## గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో 8వ స్ట్రక్చరల్ సమావేశం

**టైమ్స్ ఓఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్య సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జి ఎఫ్ జి దేవేందర్ కోరారు. ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏరియా జిఎం జి దేవేందర్ అధ్యక్షతన కార్మికుల పలు సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తో 8వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏరియా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా గడిచిన స్ట్రక్చరల్ సమావేశాలలో జరిగిన పనుల పురోగతిని చర్చించారు. గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఈ సమావేశంలో యాజమాన్యంతో 16 డిమాండ్లపై చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఏరియాలో ఖాళీగా ఉన్న టెండాల్స్, టెండాల్స్ సూపర్వైజర్లు, ఇతర ఖాళీలను భర్తీ చేయడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. అదేవిధంగా కార్మికులకు నాణ్యమైన బూట్లు, రైయిన్ కోట్ లతో పాటు కార్మిక కాలనీల సమస్యలైనా కార్మిక క్వార్టర్ల మరమ్మత్తులు, వైరింగ్ పనులు త్వరగా నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. తొందరగా కార్మిక కాలనీలో ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు బిగించడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. మిగిలిన సమస్యలు



ఏమైనా కార్మికులకు నాణ్యమైన డ్రిల్ రాడులు, బ్లాస్టింగ్ ఎక్స్ ప్లోడర్ లు ఇవ్వడానికి యాజమాన్యం సమావేశంలో అంగీకారం తెలిపిందని తెలియజేశారు. ఏరియా వర్క్ షాప్ లో మిషన్ షాఫ్ట మిషన్ లు కార్పొరేట్ కు పంపి, కొత్తవి కొనుగోలు చేయడానికి యాజమాన్యం సమావేశంలో తన అంగీకారం తెలిపిందన్నారు. మిగిలిన సమస్యలను సైతం తొందరగా పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, నాయకులు టేకుమట్ల తిరుపతి, తిరుపతి గౌడ్, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏజెంట్ ఖదీర్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఏరియా స్టోర్స్ డిజిఎం సురేష్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్ఈ రాము, వర్క్ షాప్ డిజిఎం దూప్ సింగ్, డివైపిఎం సందీప్, ఏరియా ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బలాన్ పూర్‌లో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

## సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొండు బానేష్

## ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని తాండూరు మండలం బలాన్ పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి చంద్రయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బానేష్ మాట్లాడుతూ, బలాన్ పూర్ గ్రామంలో ఆదివాసి గిరిజనులు సుమారు 150 మంది జీవిస్తున్నారని, గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో సుమారు 20 మంది పిల్లలు చదువు కొరకు పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో పాఠశాల లేకపోవడంతో గ్రామం నుండి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచీని గ్రామానికి కాలినడకన వెళ్లి చదువుకుంటున్నారని, కొంతమంది విద్యార్థులు వారి చుట్టాల ఇంటి నుండి చదువుకుంటుండగా, మరి కొంతమంది విద్యార్థులు గత్యంతరం లేక వివిధ గురుకుల పాఠశాలలో చేరి, విద్యను అభ్యసిస్తుండగా, మరికొంతమంది చేసేది ఏమి లేక ఇంటి వద్దనే ఉంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో ఒక గ్రామంలో ఒక్కరికే పాఠశాల నిర్వహిస్తున్నారని బలాన్ పూర్ లో ఇంత మంది విద్యార్థులు ఉన్నప్పటికీ పాఠశాల లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం స్పందించి, బలాన్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను వెంటనే ఏర్పాటు చేసి, చదువు కోసం చిన్నారులు పడుతున్న కష్టాలను తీర్చాలని కోరారు.

# ఖేల్ ఇండియా పోటీలో ప్రతిభ చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థినీలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్రంలోని సంగారెడ్డిలో జులై 27న నిర్వహించిన ఖేల్ ఇండియా సిటీ వుషూ విమెన్స్ లీగ్-2025 పోటీలో జిల్లాలోని బెల్లంపల్లి పట్టణానికి చెందిన మైనార్టీ గురుకుల విద్యాలయం విద్యార్థినీలు పాల్గొని, తమ ప్రతిభ చాటారు. బెల్లంపల్లి గురుకుల మైనార్టీ విద్యాలయానికి చెందిన విద్యార్థులు కే వైష్ణవి 42 కేజీల విభాగంలో, తమన్నా 39 కేజీల విభాగంలో, కరిష్మా 48 కేజీల విభాగంలో, ఆయేషా 45 కేజీల విభాగంలో వుషూ పోటీలో పాల్గొని, తమ ప్రతిభను కనబరిచారు. 45 కేజీల విభాగంలో పాల్గొన్న అయేషా పోటీలో మూడో స్థానం దక్కించుకొని, సౌత్ జోన్ కు ఎంపికైంది. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న విద్యార్థినీలను, సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఆయేషా ను, కోచ్ అంబాల శిరీష లను మైనార్టీ గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ నీలు అభినందించారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, అదే విధంగా మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థినీలు మైనార్టీ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ నీలు సోమవారం ప్రకటన లో తెలిపారు. ముస్లీం, క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులు వారి ధృవీకరణ పత్రాలతో మైనార్టీ గురుకుల విద్యాలయంలో జూలై 31లోపు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మైనార్టీ గురుకు ల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు ఎంసెట్ శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినీలు ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# త్వరలోనే కేకే ఓసిపి కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లింపు

## ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి కార్మికులకు రావాల్సిన ఇంటి అద్దె(హెచ్ఆర్ఏ) చెల్లింపు గురించి గత స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించడం జరిగిందని, కొన్ని టెక్నికల్ సమస్యల వలన చెల్లింపు ఆలస్యం అవుతుందని త్వరలోనే కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించడం జరుగుతుందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. సోమవారం కేకే ఓసిపి పై యూనియన్ పిట్ కార్యదర్శి మద్రి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన



ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ, సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో వచ్చిన వాస్తవ లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇప్పించడానికి యూనియన్ కేంద్ర నాయకత్వం యాజమాన్యంతో చర్చించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పెర్క్స్ పై ఐటి రద్దు చేయాలని, కార్మికులకు సొంతింటి పథకం కల్పించాలని యూనియన్ నాయకత్వం కృషి చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా స్ట్రక్చరల్ సమావేశాలు లేవని, ఏఐటీయూసీ గెలిచిన అనంతరం ఏరియాలో జిఎం స్థాయి స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహించి, ఏరియాలోని పలు సమస్యలను యాజమాన్యంతో మాట్లాడి, పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెట్టి మల్లయ్య, బ్రాంచ్ నాయకులు రాజేశ్వర్, బానయ్య, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, సీనియర్ నాయకులు ముద్దసాని కోటయ్య, ఓసిపి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్, షిఫ్ట్ ఇంచార్జ్ పల్లపు మల్లేష్, ఓసిపి మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించు ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, అర్జీదారుల నుండి దరఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణిలో ప్రజల సమస్యలు తీర్చడం కొరకు మండలంలోని అధికారులు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన టి వివేక్ తన పొలంలో నీరు బయటికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారన్నారు.

# చిన్న చిన్న పద్ధతులతో రైతులకు సరైన దిగుబడులు

## మండల ఏఈఓ ముత్యం తిరుపతి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**



వ్యవసాయంలో రైతు కూలీలు చిన్న చిన్న పద్ధతులను పాటించి, రైతులకు సరైన దిగుబడులు పొందడానికి సహకరించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కోరారు. మండలంలోని గుడిపల్లి గ్రామ శివారులో జుంబిడి రాజయ్య కు చెందిన పొలంలో నాట్లు వేస్తున్న మహిళ రైతు కూలీలకు ఆయన నారుమడి నుండి నారును ప్రధాన పొలంలో నాటు వేయు సమయంలో కొనలు తుంచు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నారుమడి నుండి నారును ప్రధాన పొలంలో నాటువైపు సమయంలో కొనలు తెంచడం వలన ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవడమే కాకుండా, పురుగుమందుల పిచికారి సమయంలో పెట్టుబడి సైతం తగ్గుతుందన్నారు. అదేవిధంగా నేలను, వాతావరణాన్ని కాలుష్యం బారి నుండి కాపాడుకోవచ్చునని వివరించారు. నాటు వేసేటప్పుడు ఒక గుడ్డకు రెండు నుంచి మూడు నారు కర్రలను మాత్రమే వినియోగించాలని గుడ్డకు గుడ్డకు మధ్య కేవలం 15 సెంటీమీటర్లు ఎడం మాత్రమే ఉండేలా చూసుకోవాలని సూచించారు. లేని పక్షంలో గాలి, వెలుతురు, పోషకాల వినియోగంలో కర్రల మధ్య పోటీ ఏర్పడి, సరైన పిలకలు రాక దిగుబడులు తగ్గుతాయని, ఒక్క గుడ్డకు కేవలం రెండు నుంచి మూడు నారు కర్రలను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. చిన్నచిన్న పద్ధతులను వాడి, రైతులకు సరైన దిగుబడులు పొందెందుక సహకరించాలని సూచించారు.

# ఘనంగా ఆటో కార్మిక సేవా సమితి మొదటి వార్షికోత్సవ వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఆటో కార్మిక సేవా సమితి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటో కార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. అనంతరం సంవత్సర కాలంగా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు చేయూతనందించిన దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు నిరుపేద కుటుంబాలకు సేవ సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, సేవాసమితి గౌరవ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ఆదేశాల మేరకు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని, పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సంవత్సర కాలంగా తమకు తోడ్పాటు అందించిన సేవాసమితి సభ్యులకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి వైస్ చైర్మన్ లు సూరం శ్రీనివాస్ రెడ్డి, సతీష్, కొప్పుల సంజీవ్, ఎం సంతోష్, గంగిపల్లి అంజి, ఎస్కె గౌస్, కోశాధికారులు గోశిక ప్రభాకర్, బొల్లు రవి, సలహాదారులు చొప్పరి లక్ష్మణ్, పంబాల శ్రీనివాస్, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, బత్తిని రాజేష్, ఆకుల శ్రీనివాస్, ఎండి ఇన్నూస్, నందిపాటి రవి, సిరిపురం రవి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్టల రవి, ఇంద్ర మల్లేష్, గీస రవి, చిట్యాల రమేష్, భూపెల్లి చంద్రయ్య, ఎండి పాషా, తడిగొప్పుల నందు, ఎం తిరుపతి, ప్రసాద్, విశ్వ ప్రసాద్, మహేందర్, కొంగ మల్లేష్, దాతలు సకినాల శంకర్, పోతుగంటి తిరుపతి, బేర వేణుగోపాల్, భరిడే స్వరూప, భూక్యా సుశీల, వడ్లకొండ సతీష్, వడ్లకొండ పరమేష్ లు పాల్గొన్నారు.

# రైతులను దోచుకుంటున్న ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో రైతులను నిలువు దోపిడి చేస్తున్న ఫర్టిలైజర్ షాప్, డిసిఎంఎస్ షాప్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి నాయకుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జుమ్మిడి గోపాల్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలోని ఫర్టిలైజర్ షాప్, డిసిఎంఎస్ షాప్ యాజమాన్యులు యూరియా, డిఏపి, ఎరువులను అధిక ధరలకు అమ్ముతూ, పేద రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. రైతులను దోచుకుంటున్న చెన్నూరు నియోజకవర్గంలోని ఫర్టిలైజర్ షాప్, డిసిఎంఎస్ షాప్ యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ గణపతి పాల్గొన్నారు.



# పందిళ్లపల్లి గ్రామం లో అలవాల 12వ వర్ధంతి.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



పందిళ్లపల్లి గ్రామం లో మండే జానకిరాముల, అలవాల శ్రీనివాసరావు 12వ వర్ధంతి సభ గ్రామంలో నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా అలవాల శ్రీనివాసరావు విగ్రహా స్తూపం వద్ద వారి కుటుంబ సభ్యులు, సిపిఎం పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు, అలాగే సిపిఎం పార్టీ సానుభూతి పరులు పాల్గొని వారికీ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి ఆయన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తి వేసేలా చర్యలు తీసుకొని, మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కన్నేపల్లి గ్రామస్తులు కన్నేపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్, అసైన్డ్, ఇనాం, లావుని, ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి, నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందిన తోట పోచన్న తనకు గల భూమిలో వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో ఇంటి నెంబరు పొంది, పట్టా తీసుకున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజిపేట శివారులో భూమి కలదని, ఈ భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి, తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసీపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్ట్ క్రింద కాలువ నిర్మాణంలో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన రాదండి లావణ్య తన పేరిట చెన్నూర్ శివారులో గల భూమిలో కొందరు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసీపేట మండలం ధర్మరావుపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో తమ గ్రామ ఊర చెరువుకు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మొహమ్మద్ నిక్షత్ తబస్సుమ్ తాము 12 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పట్టణానికి వచ్చామని, తమ రేషన్ కార్డు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే సుఖ ప్రసవాలు

## మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు సుఖ ప్రసవం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ్ ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్ మాధవి, ఏఎన్ఎం భారతి, ఆశావర్కర్ జ్యోతి సహకారంతో అడవి మద్దెలపల్లి గ్రామానికి చెందిన నాగేంద్ర భార్య నవీన్‌కు ప్రసవం జరిపారు. ఉదయం 10 గంటల సమయంలో పురిటినొప్పులతో ఆమె పీహెచ్సీకి చేరుకున్నారు. అవసరమైన అన్ని పరీక్షలు చేసిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో 2.5 కిలోల బరువుతో మగబిడ్డకు జన్మని చ్చారు. వెంటనే టీకాలు వేసి, అవసరమైన మందులు ఇచ్చి తల్లీబిడ్డలను క్షేమంగా ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, "ఉగ్గంపల్లి పీహెచ్సీలో మేము సుఖ ప్రసవాలు నిర్వహిస్తున్నాం. గ్రామీణ గర్భిణీలు భయపడాల్సిన అవసరం లేదు. స్వస్థతతో ప్రసవించేందుకు అన్ని సదుపాయాలు మేం కల్పిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సీతంపేట గ్రామానికి చెందిన మణికల కళావతి, చంద్రకాని రేణుకలకు మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సెక్రటరీ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటి సభ్యులు పోలూరి భవాని, జాల శ్రీనివాస్, రాగ వెంకట్రావు మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మదుపల్లి భాస్కర్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు పాషా, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య,ఉపాధ్యక్షులు నారపోగు మల్లయ్య, మాజీ సర్పంచులు నారపోగు కొండలరావు, ఆళ్ల రవీందర్, మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు,దేవస్థాన కమిటీ నెంబర్ బూర వీరబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలూరి శ్రీను, కాటమనేని పుల్లయ్య, తోటకూరి నాగేశ్వరావు బయ్యాన వెంకయ్య,కొత్తపల్లి ముత్తయ్య,ఆవుల బాబు,నర్సింగుల భిక్షమయ్య, బూర బ్రహ్మం,కాశిమల బాబు,నారపోగు పరుశురాం, నారపోగు గోపి,ఆవుల నామల్లేశ్వరావు, జక్కుల వెంకటేశ్వర్లు



గ్రామ పెద్దలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషియన్స్ సప్లిమెంట్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో 300 గర్భిణీ స్త్రీలకు బ్లౌజ్ పీస్, ప్రోటీన్ పౌడర్, పళ్ళు ఉచితంగా పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు పాకాల నరసింహ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజశ్రీ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ విచ్చేసి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ వనం మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రతి నెల తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేసుకోవాల్సిన పరీక్షలు, వాడవలసిన మందుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాకాల నరసింహారావు, కార్యదర్శి గంజి రమేష్, ట్రెజరర్ పాల్తి రక్షిత్ కుమార్, మాజీ అధ్యక్షురాలు స్వాతి ఠాకూర్, రంజిత్ సింగ్ ఠాకూర్, ప్రాజెక్ట్ చైర్మన్ బంగారి వీరబ్రహ్మం, ఉపాధ్యక్షుడు రాచకొండ గౌరీ శంకర్, క్లబ్ డైరెక్టర్ న్యాలం గిరీష్ కుమార్, రోటీ క్లబ్ ఆఫ్ జెమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు డ్రైనేజీల విషయమై సబ్ కలెక్టర్‌కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డు లో గతంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్ డ్రైనేజీ విషయంలో సోమవారం మాజీ వర్డ్ కౌన్సిలర్ ఏం.శ్రీనివాసరావు తో పాటు కాలనీవాసులు సబ్ కలెక్టర్ కిరణ్మయి కు వినతి పత్రం అందజేశారు. జగ్గర్ టైలర్ నుండి ఎల్లయ్య చెరువు సిసి రోడ్ వరకు అలాగే అయ్యప్ప గుడి వద్ద టీచర్స్ కాలనీ ఫస్ట్ రోడ్డు బాలికల వసతి గృహం వద్ద సిసి రోడ్డు పనులు జాప్యం చేస్తున్నారని వారు వినతి పత్రంలో తెలిపారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ కమిషనర్ శ్రీహరి రాజు ను పిలిచి పనుల విషయమే ఆయనకు సిఫారసు చేశారు.ఈ కార్యక్రమంలో స్టీవెన్ మల్లేష్, షయెద్, మోసిన్, పవన్, పాల్గొన్నారు.

# శ్రీసిద్ధ రామేశ్వర ఆలయంలో శ్రావణమాసం పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆలయంలోని మూల బావి నీటితో స్నానాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకాలు, అర్చనను నిర్వహించారు.ఈవో శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పాట్లు చేశారు.శ్రావణమాసం సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిటికీడలాడింది.

# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన షేక్ మదర్ సాహెబ్ – సైదాబీ దంపతుల కుమార్తె మారిన భేగం ఓణీల అలంకరణ వేడుక కు కుమారుడు అజిత్ పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎస్ కే పాషా, ఎస్కే కాసిం, మదుపల్లి నాగేశ్వరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరునక్షత్ర మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న తెలంగాణ తిరుమల దేవస్థానంలో గోదాదేవి తిరునక్షత్ర మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గోదా అమ్మవారికి పంచ కలశ అభిషేకం, సేవా కాలం, నివేదన, నీరాజనం, పల్లకి సేవ, వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# మలేరియా డెంగ్యూ వ్యాధిపై అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూరు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ మండలంలోని సబ్ సెంటర్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.ప్రతిరోజు ఆశా కార్యకర్తలు 25 ఇండ్లు ఫీవర్ సర్వే చేసినట్లు డాక్టర్ ఏమీమా తెలిపారు. బిక్కనూర్ పరిధిలోని సబ్ సెంటర్ కార్యక్రమాలను ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షిస్తున్నారు.

# విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

నాగర్‌కర్నూల్.: విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి మోటర్ ఆన్ చేయడానికి వెళ్లిన రైతు గుంటి శేఖర్(45) విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

# పహల్గాం సూత్రధారి హతం

(మొదటి పేజీ తరువాయి)..

కొండశిఖరం మహదేవ్ పై మకాం వేసుకుని ఉన్న వీరిని భద్రతాబలగాలు ఈ పేరిట ఖరారు చేసుకున్న చర్యతోనే తుదముట్టించాయి. పహల్గాం ఉగ్రదాడికి సరైన ప్రతీకారం దిశలో భద్రతా బలగాలు తలపెట్టిన ఆపరేషన్ మహాదేవ్‌ను సైనిక దళాల సుశిక్షిత విభాగాల ఆధ్వర్యంలో చేపట్టారు. పహల్గాం ఉగ్రవాదుల నిర్మూలన , తగు ప్రతీకారం లక్ష్యంగానే ఈ చర్యకు దిగారు. పలు ప్రాంతాలలో సమాచార సేకరణ, ఉగ్రవాదుల సంచారంపై కదలికలతో అత్యంత జాగ్రత్తగా 14 రోజుల పాటు ఈ ఆపరేషన్ జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 29-07-2025



## కోర్టు నిర్మాణంకు 29 కోట్లు మంజూరు హర్షణీయం..

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్ వెల్లడి....

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి మండల పరిధిలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తుంగతుర్తి మండలంలోని సబ్ కోర్టు ప్రైవేటు బిల్డింగ్ లో ఉండడం కొన్ని పోస్టులు కూడా ఖాళీగా ఉండడం ఈ నియోజకవర్గంలోని కక్ష దారులకు సరైన వసతులు లేక ఇబ్బందులు అవుతున్నాయని ఎన్నోసార్లు మొర పెట్టుకోవడం అర్జీలు ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో ఈ నియోజకవర్గంలోని నూతన కోర్టు భవనానికి 29 కోట్ల రూపాయలను వెచ్చించిన కాంగ్రెస్ పార్టీ మంత్రులకు కృతజ్ఞతలు తెలియపరిచారు. అదేవిధంగా ఈరోజు కక్ష దారులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాతోపాటు తుంగతుర్తి సబ్ కోర్టు న్యాయవాదులు తుంగతుర్తిలో కోర్టు నూతన భవనానికి 29 కోట్లు ప్రకటించడం హర్షిని ఏమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కారింగుల వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సతీష్, పర్వీన్, రాజేందర్, రాజారాం,ప్రతాప్,అనిల్,తదితరులు గ్రామాల కక్షదారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు పెద్దపీఠం.

టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం



నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో నిర్మించినటువంటి కేజీబీవీ భవనాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు పెద్దపీఠం వేస్తున్నారని అన్నారు, ఆర్థిక స్తోమత లేని పేదలు ఎందరో వారి పిల్లల భవిష్యత్తు కోసం ముఖ్యంగా బాలికల భవిష్యత్తుకు ప్రభుత్వ విద్య పైన ఆధారపడుతున్నారు ప్రభుత్వం రక్షణనిస్తుందని భావించి సంక్షేమ హాస్టల్లో కేజీబీవీ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పిస్తున్నారు, పేద విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు మంచి విద్యాని అందించడానికి అండగా ఉంటూ ఉచిత విద్యా భోజనంతో పాటు బాధితులకు రక్షణను ప్రభుత్వం అందిస్తుంది పేద బాలికల విద్య వికాసానికి తోడ్పాటును అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ కోఆర్డినేటర్ పులాన్, మండల విద్యా మండలి అధికారి వాసం ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపల్ షేరిన్, ఉపాధ్యాయురాళ్ల బృందం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య రాజగోపాల్ రెడ్డి కడియం పరమేష్ సోమయ్య లింగమల్లు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే సమాజసేవలో ముందుండాలని చిన్న గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం చిన్న గూడూరు మండలం జయ్యారం గ్రామంలో డ్రగ్స్, గుడుంబా, గంజాయి తదితర వాటి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను గురించి వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని చెప్పారు. దీంతో ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### రేషన్ కార్డుల పంపిణి నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేటజిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు మందుల సామెల్ మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు చాలా అవసరం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో 15 సంవత్సరాల నుండి మా నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని వీటితోపాటు ఇందిరమ్మ ఇండ్లను కూడా కట్టివ్వలేదని ఈ నియోజకవర్గంలో గతంలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో మా నియోజకవర్గంలో కొన్ని ఇండ్లు కట్టి వాటిని పేద ప్రజలకు పంచకుండా అవి శిథిలావస్థలో ఉన్నాయని చాలా డబ్బును దుర్వినియోగం చేశారని ఆయన దూయబడ్డారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా పేదల ప్రభుత్వంగా రైతు ప్రభుత్వంగా నిరూపిస్తూ పేద ప్రజలకు అండదండగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలలలోనే ఈ నియోజకవర్గానికి 1500 కోట్లు నిధులను జిల్లా మంత్రుల సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మా నియోజకవర్గానికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. అదేవిధంగా తుంగతుర్తి మండలంలో ఇందిరమ్మ ఇండ్లు 290 ప్రతులను మండల ప్రజలకు మహిళలకు అందివ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా నడుస్తుంది కావున ఇబ్బందులు లేకుండా ప్రతి పేదవారికి నిరుపేదకు రేషన్ కార్డు అందిస్తామని ఆనాడు ఎన్నికలలో చెప్పిన వాగ్దానాలను తప్పకుండా అందిస్తామని అమ్మలు అక్కలకు చెల్లెల్లకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని తెలియజేశారు. ఈరో జు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణాలు కూడా కల్పిస్తున్నామని వారికి వడ్డీ లేని రుణాలు కూడా రెండు లక్షల వరకు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం శుభసూచకం అన్నారు. ఈనాడు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేని పథకాలను అమలు చేస్తూ పేదవారికి అండదండగా ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని పథకాలను సమకూర్చి వారికి పెద్ద పీట వేస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి ఆర్డిఓ చేతుల మీదుగా మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అదేవిధంగా మండల ప్రజలకు మహిళలకు రైతులకు మన కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉంటుందని రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ దయానంద్, డిటి జలంధర్. పలువురు ఆర్ఐ లు, ఎంపీడీవో శేషు,డిసిసిబి అధ్యక్షుడు గుడిపాటి సైదులు,మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,ఎన్ ఎస్ సి ఐ యువజన నాయకులు, పలు గ్రామాల పంచాయతీ సెక్రటరీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ ఎమ్మెల్యే మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం నాగారం మండలం పనిగిరి ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు దృఢ సంకల్పంతో ఉన్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. నాగారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుకుదారులకు తమ చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేశారు ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా పిఎసిఎస్ చైర్మన్లు గుడిపాటి సైదులు, చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి బుచ్చిబాబు పరమేష్ వెంకట్ బిక్షం వెంకన్న నాగారం తాసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో మారయ్య ,సీనియర్ అసిస్టెంట్ షఫీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చెస్ క్వీన్ దివ్య

మొదటి పేజీ తరువాయి)..

కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ భారత్‌కు చెందిన యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ విశ్వవిజేతగా నిలవడం విశేషం. ప్రపంచ చెస్ టైటిల్‌తో దివ్య సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇంతకుముందు ప్రపంచ మహిళల చెస్‌లో భారత్ ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరలేదు. ఈ టోర్నీలో దివ్య ఫైనల్‌కు చేరి ఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా సరికొత్త రికార్డు నెలకొల్పింది. హంపి కూడా సెమీస్‌లో గెలిచి దివ్య సరసన నిలిచింది. తాజాగా ఫైనల్లో దివ్య తన కంటే ఎంతో సీనియర్ అయిన హంపిని మట్టికరిపించి ఔరా అనిపించింది. ఈ టైటిల్‌తో దివ్య భారత మహిళల చెస్‌లో సరికొత్త ఆధ్యాయానికి తెరలేపిందనే చెప్పాలి.

## ప్రఖ్యాత అనంత్ డైమండ్స్‌కు రెండవ రోజు కూడా మహిళల విశేష స్పందన

### డైమండ్స్ ప్రత్యేక డిజైన్లు అధిక నాణ్యత మా ప్రత్యేకత : జాస్తి అనంత్ పద్మ శేఖర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ అనంత్ డైమండ్స్, తన ప్రత్యేక బ్రైడల్ జ్యూవెలరీ ఎగ్జిబిషన్ ను జూలై 27, 28, తేదీలలో హొటల్ అభినంద్ గ్రాండ్, కూకట్‌పల్లి లో ఘనంగా నిర్వహించింది. ఈ రెండు రోజుల ప్రదర్శనకు వందల సంఖ్యలో సందర్శకులు హాజరై, అనంత్ డైమండ్స్ ప్రత్యేక డిజైన్లను, అధిక నాణ్యతను, కళాత్మక కారిగిరిని ఎంతో మెచ్చుకున్నారు. సాంప్రదాయ దేవాలయ నమూనాల నుంచి ఆధునిక డైమండ్ డిజైన్ల వరకు- ప్రతి డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అనేక మంది మహిళలు, పెళ్లికూతుళ్లు తమకిష్టమైన బ్రైడల్ జ్యూవెలరీను ఎంచుకున్నారు. అందరూ మా కలెక్షన్‌ను ఎంతో ఇష్టపడి, ప్రశంసించారు. మరింత కలెక్షన్‌ను చూడాలనుకుంటున్న ప్రతి ఒక్కరిని మా అనంత్ డైమండ్స్ షోరూమ్ - జూబ్లీహిల్స్ రోడ్ నెం. 46కు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. మీ స్వప్నాల ఆభరణం ఇక్కడ మీకోసం ఎదురు చూస్తోంది!.. ఈ కార్యక్రమం లో,అనంత్ డైమండ్స్ అధినేత లు జాస్తి అనంత్ పద్మ శేఖర్, జాస్తి భాను ప్రకాష్, జాస్తి విష్ణు, నరేందర్, ప్రియ..షో రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



గతంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీపీగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ చెందిన సమ్మక సారక్క కాంక్రీట్ వర్క్ లో పనిచేస్తున్న కుమార్ యాదవ్,పనిచేసే కంపెనీలో కోటి రూపాయల పైచిలుకు దొంగిలించవు అని నెపంమోపిన ఎమ్మెల్యే తమ్ముడు శ్రీనివాస్ గౌడ్,ప్రతి లెక్క చెప్పాను, నాకు ఏం సంబంధం లేదు అన్నా వినకుండా ఇబ్బందులకు గురిచేసిన శ్రీనివాస్ గౌడ్,కుమార్ యాదవ్ కు చెందిన టాటా టియాగో కారు, సెల్ ఫోన్ లాక్కొని వెళ్ళిన శ్రీనివాస్ గౌడ్ మనుషులు,మనస్థాపంతో తెల్లవారు జామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కుమార్ యాదవ్,కూకట్ పల్లి వెంకట్రావు నగర్ కాలనిలో కుమార్ యాదవ్,తమ కుమారుడు చావుకు కారణం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తమ్ముడు అంటున్న కుటుంబ సభ్యులు,ఘటనా స్థలానికి చేరుకున్న కూకట్ పల్లి పోలీసులు, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తన్న పోలీస్ లు..

## బిజెపి టిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం మా ప్రభుత్వం పై విమర్శలా

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బిజెపి టిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై కువిమర్శలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలన లోని తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని, చూస్తున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణం అంటూ కేటీఆర్ చేసిన విమర్శలను రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నువ్వు నడుపుతూ కూడామేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడడం నీ చేతగానితనానికి నిదర్శనం అని అన్నారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా, అంటూ రమేష్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు సీఎం రమేష్ వద్ద ఓ సామాజిక వర్గంపై బూతులు మాట్లాడుతూ విమర్శించడాన్ని అయన సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాల యం హేమ దుర్గ భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నాళ్లు వాడుకొని ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్నిఆయన తప్పు పట్టారు. బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు. అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకులు బీసీ రిజర్వేషన్లు పై కూడా విమర్శలకు దిగటం



వారి అజ్ఞానానికి నిదర్శనంగానిలుస్తుంది అని అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లిమ్స్ కు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్ని తిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్నభాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాటలను బండిరమేష్ ఖండిం చారు యూరియా బ్లాక్ మార్కెటింగ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని బండి రమేష్ పేర్కొన్నారు..

## హస్తినలోనే తేల్చుకుందాం

మొదటి పేజీ తరువాయి)..




ఈ మేరకు మైక్రో బ్రూవరీస్ చట్టానికి పలు సవరణలు చేయాలని నిర్ణయించారు. మెడికల్ సీట్లకు సంబంధించిన జీవో 33పై కూడా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణ విద్యార్థులకే మెడికల్ సీట్లు వచ్చేలా సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని మంత్రులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. దీనికోసం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా నేతృత్వంలో అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో మాట్లాడి, సుప్రీంలో వాదనల కోసం సమర్థులైన న్యాయవాదుల్ని నియమించుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ మీడియాకు వివరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999